ఒక్కేసి పువ్వేసి చందమామ    రాశిపడబోసి చందమామ
రాశికలుపుదాం రావె చందమామ    రత్నాలగౌరు చందమామ
నీరాశి కలుపుల్లు మేం కొలువమమ్మ    తీగెతీగెల బిందె రాగితీగెల బిందె
నీనోము నీకిత్తునే గౌరమ్మ    నానోమునాకీయవే గౌరమ్మ
అదిచూసిమాయన్న గౌరమ్మ    ఏడుమేడలెక్కిరి గౌరమ్మ
ఏడుమేడలమీద పల్లెకోటలమీద    పల్లెకోటలమీద పత్రీలు కోయంగ

దొంగలెవరో దోచిరీ గౌరమ్మ    బంగారు గుండ్లపేరు గౌరమ్మ
దొంగతో దొరలందరూ గౌరమ్మ    బండ్లతో బయలెల్దురూ గౌరమ్మ
రెండేసిపూలేసి రాశిపడబోసి గౌరమ్మ    బండ్లతో బయలెల్దురూగౌరమ్మ
మూడేసిపూలేసి రాశిపడబోసి గౌరమ్మ    బండ్లతో బయలెల్దురూ గౌరమ్మ
(నాలుగు ఐదు ఆరు ఏడేసి పూలేసి రాశిపడబోసి గౌరమ్మ  బండ్లతో బయలెల్దురూ గౌరమ్మ)


**http://sakalam.org**

**https://telanganabathukammasongs.blogspot.in/**